క్లుప్తంగా

సకాలంలో స్పందించి..


బాధితుడిని ఆస్పత్రికి పంపిస్తున్న మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల: స్థానిక శ్రీవారి దేవస్థానం హైస్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం వైఎస్సార్ చేయూత సంబరాలు జరుగుతున్న సమయంలో గ్రామ వీఆర్వో మహాలక్ష్మి భర్త పోలుకొండ సోమశంకరరావు తీవ్ర అస్వస్థతకు గురై, కుప్పకూలి పడిపోయారు. ఆ సమయంలో స్టేజిపై ఉన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత గమనించి వెంటనే బాధితుడి వద్దకు వెళ్లారు. ఆమె సూచనల మేరకు స్థానికులు, పార్టీ శ్రేణులు బాధితుడిని హుటాహుటీన స్థానిక ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యుడు ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ


ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలో నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, స్థానిక కౌన్సిలర్ అయినాల వెంకటరమణ మూర్తి, నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గెద్దాడ శ్రీనివాస్, నేట్రు గణేష్, కళ్యాణ్ వర్మ, మానుకొండ అశోక్, పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్ది అంజన్న సన్నిధిలో..


ఆర్డీవోని సత్కరిస్తున్న ఈవో కొండలరావు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని మంగళవారం ఆర్డీవో అద్దయ్య, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ నూతన కమిషనర్ నరేంద్ర దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం అధికారులకు ఈవో కొండలరావు శేషవస్త్రాలను కప్పి సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఈరోజు 1500 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని, ఆదాయం రూ: 1,22,955 వచ్చినట్లు ఈవో తెలిపారు. ధర్మకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కొయ్యలగూడెం: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొయ్యలగూడెం మస్జిద్ అదేవిధంగా కన్నాపురం, దిప్పకాయలపాడు, యర్రంపేట, రాజవరం, వేదాంతపురం గ్రామాల్లోని మసీదుల వద్ద ముస్లింలు ఉపవాస దీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మసీదులకు చెందిన ఇమామ్‌లు దీక్షల ముఖ్య ఉద్దేశాన్ని వివరింపచేశారు.

'చేయూత' చెక్కు అందజేత


వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి

జంగారెడ్డిగూడెం: మహిళల ఆర్థిక స్వావలంబనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. మంగళవారం స్థానిక ఆలపాటి గంగాభవానీ కళ్యాణ మండపంలో జంగారెడ్డిగూడెం మండలానికి సంబంధించి చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మహిళలకు చేయూత చెక్కు అందజేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పార్టీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, పొన్నాల అనిత, మళ్లీడి బాబి పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని శ్రీవల్లీదేవసేన సుందర బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కమిటీ అధ్యక్షుడు కానూరి గంగాధరరావు, సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1700 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాడా లక్ష్మీనారాయణ, ఆదిలక్ష్మి సరోజినీ దేవిల ద్రవ్యసహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గంగాధరరావు తెలిపారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా

- వాడవాడలా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి


ద్వారకాతిరుమల: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి వనిత, పార్టీ నేతలు


జంగారెడ్డిగూడెం: మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పార్టీ నేతలు


బుట్టాయగూడెం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

ద్వారకాతిరుమల: పేదల తలరాతలను, వారి బతుకులను మార్చేందుకే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండల కేంద్రమైన ద్వారకాతిరుమలలో వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అందులో పాల్గొన్న మంత్రి వనిత ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఆ తరువాత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే కేక్‌ను కట్ చేసి, పార్టీ శ్రేణులకు అందించారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ జెండా, అజెండా ప్రజలకు మేలు చేయడమేనన్నారు. జగనన్న అమలు చేసినన్ని సంక్షేమ పథకాలు గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేదని, భవిష్యత్తులో కూడా ఎవరు అమలు చేయలేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేసి, ఘన విజయం సాధించడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో బాబు మాయమాటలు, బూటకపు హామీలిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, గత ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బాబుకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, దాకారపు బంగారమ్మ, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, అంబటి గాంధి, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, అచ్యుత ఏసుబాబు, రుద్ర శివాజీ, పెద్దిరెడ్డి పద్మ జ్యోతి శ్రీనివాస్, చెన్నూరి రామకృష్ణ, బొండాడ సావిత్రి, సాత్యకి రావు తదితరులున్నారు.

చరిత్రలో సువర్ణ అధ్యాయం

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం.. రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం అని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. టీడీపీ, కాంగ్రెస్ తదితర పార్టీలు ఎన్నో అడ్డంకులు సృష్టించినా, ప్రజల ఆదరణతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. 2019లో సీఎంగా అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పక్క రాష్ట్రాల ప్రజలు సైతం జగన్ సంక్షేమ పాలనను ఆదర్శంగా తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్ అయినాల వెంకటరమణ మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గెద్దాడ శ్రీనివాస్, నేట్రు గణేష్, కళ్యాణ్ వర్మ, మానుకొండ అశోక్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్ వన్‌సైడే..

బుట్టాయగూడెం: రాబోయే ఎన్నికల్లో పొత్తులు చిత్తయి వార్ వన్‌సైడ్‌గా వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు మంగళవారం బుట్టాయగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత వైఎస్సార్, బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీపై పోటీ చేయడానికి గుంపులుగా జతకట్టి అనైతిక పొత్తులతో ప్రజలను మోసం చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు రాబోతున్నాయని అన్నారు. ఎవరెన్ని ఎత్తులు, జిత్తులు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, కుంజా వెంకటేశ్వరరావు, ఉయికే బొజ్జి, జోడే సత్యదుర్గ ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ కణితి దుర్గారావు, నాయకులు తెల్లం దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు మంగళవారం స్థానిక వైఎస్సార్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సంకు కొండ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో ప్రజలు ఆనందంగా గడుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, మండల పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మట్టా సత్తి పండు, మంతెన సోమరాజు, గంటా శ్రీను, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, చిటికిన శ్రీను, సూదికొండల గణేష్, పూలపల్లి రవి, చిన్న మట్టా శ్రీను, రాజు, నాగిరెడ్డి, రవికుమార్, వాసు టైలర్, దాసు, శరత్, కడిమి సూరిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతో రాష్ట్రానికి మంచి రోజులు

టి.నరసాపురం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావంతోనే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని టి.నరసాపురం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు శ్రీనురాజు అన్నారు. టి.నరసాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్‌ను కట్‌చేశారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనురాజు, నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమ పథకాల అమలుతో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీ విజయదుంధుభి మోగిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సహకార సంఘం చైర్మన్ పిన్నమనేని చక్రవర్తి, దాసరి రాంబాబు, బండి సుబ్బారావు, యర్ర గంగాధర్‌రావు, దాకారపు సూరిబాబు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, దేవరపల్లి సీతారాం ప్రసాద్, కాలనీడి సుబ్బారావు, మందలపు మూర్తి, కటకం మల్లికార్జునరావు, నల్లూరి శ్రీనివాస్, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ నార్లపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

పోలవరం రూరల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు పోలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి సందడి చేశారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఎంపీపీ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ దత్తి రాంబాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖాన్, పాదుం శ్యామ్, మాదేపల్లి సాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్కునూరు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కుక్కునూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండలంలోని కుక్కునూరు, పెద్దరావిగూడెం పంచాయతీలలో నాయకులు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ గెలిస్తేనే రాష్ట్రంలో పేదవాడికి మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్నబాబు, మల్లెల చంటినాయుడు, అయితా కోటేశ్వరరావు, పగిళ్ల అల్లేష్, సూర్ల రాము, కుచ్చర్లపాటి నరసింహరాజు, ఉట్కూరి సతీష్, సుబ్బరాజు, వేల్పుల శ్రీను, రాజారావు, రామయ్య, రహ్మతుల్లా, పృద్విరాజ్, అమీర్‌పాషా, మోఫి, జమీర్, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలి

చింతలపూడి: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి పిలుపునిచ్చారు. చింతలపూడి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం రామ్మోహన్‌రావు(చంటి), నియోజకవర్గ బూత్ మేనేజర్ కాటూరి ఏలియ, ఏఎంసీ డైరెక్టర్, ఎం ఇమ్మానియేలు, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ జి రాజేష్‌నాయుడు, ఎస్టీ నాయకులు రామరాజునాయక్, సచివాలయ కన్వీనర్ శొంఠి ఖన్నా, మాధవరెడ్డి, గోపి, మోహన్‌రావు, డోకల రాము, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


చింతలపూడి: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజ, పార్టీ శ్రేణులు


కొయ్యలగూడెం: వైఎస్సార్ నగర్‌లో మహానేత వైఎస్సార్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


టి.నరసాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


పోలవరం: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు


కుక్కునూరు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్

కామవరపుకోట: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మండలంలోని సొసైటీ పెట్రోల్ బంక్ ఎదురుగా గల స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైఎస్సార్ చేయూత నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ పథకం ద్వారా నాల్గో విడతలో కామవరపుకోట మండలంలో 3,572 మహిళలకు రూ.6.70 కోట్ల వారి ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే వారి కుటుంబాలు ఆనందంగా ఉంటాయని విశ్వసించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పథకం లబ్ధి మహిళల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారని అన్నారు. మహిళలు జగనన్నకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సర్పంచ్‌లు పొన్నాల అనిత, కరిపోతు అనూష, దేవరపల్లి రామ్మోహన్‌రావు, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, వైస్ ఎంపీపీలు కనికెళ్ళ రత్నకుమారి, తమ్మిశెట్టి గిరిజ, సొసైటీ చైర్మన్ సాయన్న కనకరాజు, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కుళ్ళ శ్రీను, ఎంపీటీసీ గంగుల కడియాలు, చింతలపూడి నియోజకవర్గ మహిళ అధ్యక్షులు సాయిల స్వాతి, ఏపీఎం జ్యోతి, మహిళా మండలి సీసీలు పాల్గొన్నారు.

పరింపూడిలో వైఎస్సార్ సీపీ ప్రచారం

కొయ్యలగూడెం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని, నూతన ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలి అని వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు కోరారు. మంగళవారం వారు పరింపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. సచివాలయ మండల కోఆర్డినేటర్ నూకల రాము ఆధ్వర్యంలో నూతన ఓటర్లను, అదేవిధంగా చేర్పులు మార్పులు చేసుకున్న ఓటర్లను కలుసుకొని ఆయా కుటుంబాల వారికి ఇప్పటి వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల కలిగిన సంక్షేమ లబ్ధి గురించి గణాంకాలతో వివరించారు. కార్యక్రమంలో మారిశెట్టి శ్రీను, గొలిశెట్టి ప్రసాద్, కారంకి గణేష్, నిక్కర్ నాగేశ్వరరావు, చిటికెన నాగార్జున, ఎండి ఖుదాన్, తదితరులు పాల్గొన్నారు.


నూతన ఓటర్లను కలుసుకొని ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు

ఇంటి వద్దకే వైద్య సేవలు

కామవరపుకోట: ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ కడిమి రమేష్ అన్నారు. మంగళవారం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఎంపీటీసీ గంగుల కడియాలు, కొండపల్లి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.


జగనన్న ఆరోగ్య సురక్షలో కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ రమేష్

గవర్నర్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభ

ఏలూరు (టూటౌన్): గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏలూరు రైల్వే స్టేషన్‌కు విచ్చేసిన సందర్భంగా శర్వాణి విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కిందని హెచ్‌ఎం సత్యశారద అన్నారు. దేశంలోని రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలకు ప్రధాని వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించారని తెలిపారు. ఇందులో భాగంగా ఏలూరులో నిర్వహించిన కార్యక్రమానికి గవర్నర్ విచ్చేశారని, స్వాగత నమఃస్సుమాంజలి అందించేందుకు శర్వాణి చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచినట్టు చెప్పారు. వికసిత భారత్ – వికసిత్ రైల్వేస్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ విద్యార్థులు పవన్‌కుమార్ (10వ తరగతి) ప్రథమ, బి.హేమవల్లి (9వ తరగతి) ద్వితీయ, యు.తేజశ్రీకి (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారని, వక్తృత్వంలో టి.హాస్యసుమ, జె.భువన పద్మశ్రీ, ఎస్ ప్రతిమ వరుసగా మూడు స్థానాలు సాధించారని వివరించారు. విజేతలను విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ నరేంద్ర పాటిల్ చేతులు ప్రశంసా పత్రం, మెమెంటో, పతకాలు అందించారని తెలిపారు. చిన్నారులను పాఠశాల డైరెక్టర్ మదన్ మోహన్ రాజు అభినందించారు.


విద్యార్థులకు పురస్కారాలు అందించిన నరేంద్ర పాటిల్

వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

జంగారెడ్డిగూడెం: స్థానిక బస్టాండ్ ఎదురుగా కొప్పాక విజయరామయ్య వీధిలో డా.కె.భానుమతి శేషసాయి ఇంటి వద్ద మంగళవారం 158వ శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి చిలకపాటి విజయ రాఘవాచార్య స్వామి వారిచే ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పాక సత్యనారాయణమూర్తి, శ్రీ వల్లి, కవిపురపు కమల, రాజశేఖర్, పాగోలు దుర్గాంబ, రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం ద్వారా రూ.9.58 లక్షల ఆదాయం

చింతలపూడి: చింతలపూడి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె రామకృష్ణ సమక్షంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు మంగళవారం అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. 40 ద్విచక్ర వాహనాలను వేలం వేయగా జీఎస్‌టీతో కలిపి రూ.9,58,126 ఆదాయం వచ్చినట్లు ఎస్‌ఈబీ సీఐ డీఎస్‌ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. అదే విధంగా పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 2,519 కేజీల బెల్లం, నాలుగు కేసుల్లో 42 మద్యం బాటిళ్లు, మరో 29 కేసుల్లో 341 బాటిళ్లు, 45 కేసుల్లో 755.9 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా సర్కిల్ పరిధిలో 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ మద్యం రవాణా నిరోధానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.


పట్టుబడ్డ అక్రమ మద్యం, బెల్లం, నాటు సారాలను ధ్వంసం చేస్తున్న అధికారులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని తాడువాయిలో ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. గొల్లలమామిడి గ్రామానికి చెందిన చంద్రరావు మంగళవారం ద్విచక్ర వాహనంపై అశ్వారావుపేట బయలుదేరాడు. తాడువాయి వచ్చేసరికి చంద్రరావు మోటార్‌సైకిల్‌ను వ్యాన్ ఢీకొట్టింది. దీంతో అతను గాయపడగా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం


జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీటీసీ బాబ్జి

జంగారెడ్డిగూడెం రూరల్: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. శ్రీనివాసపురంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాతారావు పాల్గొన్నారు.